



నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

బుధవారం 27 ఆగస్టు 2025 - పేజీలు 8




## గుంటూరు ఛానల్ విస్తరణ..

# పనులకు శ్రీకారం

- వేగంగా అనుమతులు మంజూరు
- భూ సేకరణ ప్రాథమిక ప్రకటనకు కలెక్టర్ అనుమతులు
- 60 రోజుల్లో అభ్యంతరాల వ్యక్తీకరణకు అవకాశం
- భూ సేకరణకు రూ..100 కోట్లతో ప్రతిపాదన
- రూ.30.5 కోట్ల నిధులు విడుదల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

దశాబ్ద కాలం నాటి ఎదురుచూపులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది.. గుంటూరు ఛానెల్ విస్తరణ పనుల్లో వేగం పెంచారు. విస్తరణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన జిల్లా యం త్రాంగం తొలి దశలో భాగంగా ప్రాథమిక ప్రకటనకు కలెక్టర్ నాగలక్ష్మీ అనుమతులను మంగళవారం మంజూరు చేశారు. కాగా ప్రాథమిక ప్రకటనపై ఏవేని అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లో వ్యక్తీకరించే అవకాశం కల్పిస్తూ ఈ ప్రకటనను విడుదల చేస్తున్నారు. ఫర్ఫెక్ట్ ప్లానర్గా పేరున్న పెమ్మసాని దూరదృష్టి కారణంగా నాలుగు దశల్లో విడుదల కావాల్సిన నిధుల్లో తొలి దశ రూ.30.5 కోట్ల నిధులు కూడా జిల్లా ఖజానాకు వచ్చి చేరాయి. గుంటూరు జిల్లాలోని 3 మండలాలు, 11 గ్రామాలకు ఉపయోగపడే విధంగా గుంటూరు ఛానెల్ విస్తరణ పనులకు మరో ముందడుగు పడింది. అందులో విభజిత గుంటూరు జిల్లాలోని 7 గ్రామాలలో 201.149 ఎకరాలకుగానూ భూసేకరణ నిమిత్తం ప్రస్తుతం నోటిఫికేషన్ (ప్రాథమిక ప్రకటన) ఇచ్చేందుకు కలెక్టర్ అనుమతులు మంజూరు చేశారు. మిగిలిన 4 గ్రామాలకు ల్యాండ్ ప్లాన్ షెడ్యూల్ను సంబంధిత అధికారులు ఇవ్వాల్సి ఉంటుం ది. ఈ భూసేకరణకు సంబంధించి రూ.100 కోట్లను విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేం ద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ లేఖలు రాశారు. ఇందుకుగానూ సామాజిక అంచనా ప్రభావంకు సంబంధించి పెమ్మసాని చొరవతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు..

**సిద్ధంగా ఉన్న నిధులు**

ముఖ్యమంత్రి బాబుతో పాటు పలువురు మంత్రులను సంప్రదించి, జరిపిన ప్రత్యేత్తరాల ఫలితంగా గుంటూరు ఛానెల్ విస్తరణకు గానూ నాలుగు దశల్లో నిధులు విడుదలకు మార్గం సుగమమైంది. రూ.75.12 కోట్లు మంజూరు చేశారు. తొలి దశ నిధుల కింద రూ. 30.5 కోట్లు, రెండో దశకు రూ.12.9 కోట్లు, మూడో దశ కింద రూ.18.33 కోట్లు, చివరగా రూ. 25 కోట్లు ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. తొలి దశ విడుదల చేయాల్సిన నిధులు ఇప్పటికే జిల్లా ఖజానాలో వచ్చి చేరాయి. దశల వారీగా

మిగతా 3వ పేజీలో




# అధికారుల ఆకస్మిక తనిఖీలు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల ప్రత్యేక అధికారి షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దారు మరియు మండల మెజిస్ట్రేట్ ఎన్.ధనలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సంయుక్తంగా పెదకూరపాడు మండలం లోని 75 తాళ్లూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ సాయి బాలాజీ ఏజెన్సీస్ మరియు విఘ్నేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించారు.ఎరువుల లైసెన్సులు, కొనుగోలు బిల్లులు,ఈపాస్ మెషిన్ నిల్వ, భౌతిక ఎరువుల నిల్వలు పరిశీలించి సరిగా ఉన్నయా అని నిర్ధారించుకుని ఎరువులు కొనే ప్రతి రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలని, స్టాకు రిజిస్టర్ క్రమం తప్పకుండా వ్రాయాలని, గరిష్ట చిల్లర వరకు మించి ఎరువుల అమ్మ రాదని అట్లు అమ్మిన యెడల చట్టపర చర్యలు తీసుకోబడును తెలియజేసినారు.ఎరువులు కొనుగోలు చేయు రైతులు విధిగా ఆధార్ తోటి డీలర్ ను సంప్రదించి ఈపాస్ మిషన్లో నమోదు చేయించుకుని ఎరువులు పొందాలని సూచించారు.







# పిడుగురాళ్ళ ఎరువు మందు దుకాణాలపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు

**– మండల స్పెషల్ ఆఫీసర్ సి హెచ్ ఆంజనేయులు**



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రిజిస్టర్ రికార్డులు తనికీలు చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ సి హెచ్ ఆంజనేయులు మాట్లాడుతూ. ప్రతి ఒక్క కోనుగోలు చేసిన రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువు మందులు ఇవ్వాలని తెలిపారు. రైతుల ద్వారా మీ దుకాణాలనుంచి కంప్లేట్ వస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తద్వారా షాపులు సీజ్ చేస్తానని యజమానులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సి హెచ్ ఆంజనేయులు, తాసిల్దార్ మధుబాబు, ఎస్సై మోహన్ ,ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# మండలాభివృద్దె అందరి ధ్యేయం






**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** మండలాభివృద్దె ప్రతి ఒక్కరి ధ్యేయంగా పని చేయాలని అందుకు అందరూ సహకరించాలని పెదనందిపాడు ఎంపీడీఓ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం పెదనందిపాడు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం లో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ సిబ్బంది కి విజ్ఞప్తి చేశారు. మా గ్రామానికి నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన అన్నపర్రు గ్రామ ఎంపీటీసీ నాగు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానంగా గ్రామాలకు కావాల్సిన నిధుల గురుంచి ప్రభుత్వానికి నివేదిక పంపామని, అవి శాంక్షన్ కాగానే మీకు తెలియపరుస్తమని వారికి సమాధానమిచ్చారు. తహసీల్దార్ హేనప్రియ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నా వద్దకు తీసుకురావాలని, అన్ని సక్రమంగా ఉంటే వెరిఫై చేసి పై అధికారులకు నివేదిక పంపి వాటిని పరిష్కరించాటానికి తనవంతు కృషి చేసి వాటిని పరిష్కరిస్తానని ఆమె చెప్పారు. ఈ సమావేశానికి ఎంపీపీ హెప్సిబా, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# గీతిక సీబీఎస్ సి స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** మండలం లోని తుమ్మలచెరువు టోల్ ప్లాజా సమీపంలో గల గీతిక సీబీఎస్ సి స్కూల్ నందు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్కూల్ చైర్మన్ తాళ్లపల్లి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ. చిన్నారుల ప్రదర్శన ఎంతో ఆనందాన్ని పంచే విధంగా ఉంది అని తల్లి తండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనంద హర్షం పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాయే లక్ష్యంగా పనిచేస్తున్న పల్నాడు జిల్లా పోలీస్

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** చిలకలూరిపేట రూరల్ పి.ఎస్, ఎడ్లపాడు నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని స్పిన్నింగ్ మిల్లు యజమానులతో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు మిల్లుల లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి రవాణాకు పాల్పడకుండా నిరోధించే చర్యలు తీసుకోవాలని వారి నడవడికపై నిఘా ఉండాలని తెలిపారు మిల్లుల యజమానులు, నిర్వాహకులు కార్మికుల వివరాలను పూర్తిగా నమోదు చేసి అందజేయాలని ఆదేశించారు మిల్లుల పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై పోలీసులు పర్యవేక్షణను మరింత కఠినతరం చేయాలని సూచించారు అలాగే గంజాయి రవాణా వినియోగం విక్రయంపై సున్నా సహనం విధానం కొనసాగుతుందని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిపార్ట్మెంట్ వారు తరచుగా కార్మికులతో మాట్లాడుతూ ఉండాలి ముఖ్యంగా బైకులపై ప్రయాణం చేసే టువంటి వారు హెల్మెట్ ధరించాలని నిబంధనను పెట్టాలని సూచించారు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి వారికి తెలియజేయాలని సూచించారు. పరిశ్రమలలో సేఫ్టీ ఫైర్ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ .సంతోష్ నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పి ఎం హనుమంతరావు ఎం శ్రీనివాసరావు చిలకలూరిపేట రూరల్ సీఐ బీ సుబ్బ నాయుడు చిలకలూరిపేట రూరల్ ఎస్సై అనిల్ ఎడ్లపాడు,నాదెండ్ల ఎస్సైలు మరియు స్పిన్నింగ్ మిల్లు యజమానులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు రుణాలను వెంటనే పంపిణీ చేయాలి

**– ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి డిమాండ్**



**గుంటూరు నగర ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీలకు రుణాలను పంపిణీ చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలల క్రితం ఆర్భాటంగా మైనార్టీలు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటనలు చేసిందని రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది మైనార్టీలు దరఖాస్తు చేశారని కానీ నేటి వరకు ఎటువంటి పురోగతి లేకపోవడం విచారకరమని ఖాజావలి అన్నారు. గత రెండు సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్లో భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని కానీ వాటిని విడుదల చేసి ఖర్చు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఖాజావలి ధ్వజమెత్తారు. గత 15 నెలలలో మైనార్టీలకు ఎంత ఖర్చు చేశా రో శ్వేత పత్రం విడుదల చేయాలని ఖాజావలి డిమాండ్ చేశారు. మైనార్టీలు ముఖ్యంగా యువత సబ్సిడీ రుణాలు వస్తే తమ కాళ్ళ మీద తామే నిలబడవచ్చని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా బలపడవచ్చని భావిస్తున్నారని ఈ ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం గండి కొట్టడం బాధాకరమని ఖాజావలి ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీ సంస్థల పట్ల ప్రత్యేకమైన ప్రేమ చూపిస్తుందని వాటిని బలోపేతం చేస్తుందని మైనార్టీలు భావించారని కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సైతం ఐదు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను మైనార్టీలకు అందిస్తామని హామీ ఇచ్చిందని దురదృష్టవశాత్తు ఆ హామీ కాగితాలకే పరిమితం కావటం శోచనీయమని నేటి వరకు ఒకరికి కూడా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందలేదని ప్రభుత్వం వెంటనే స్పందించాలని అర్హులైన పేద మైనార్టీలకు రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రుణాల విషయంలో అధికారులను కలిస్తే ఇప్పటివరకు తమకు బడ్జెట్ రాలేదని వచ్చినప్పుడు రుణాలు ఇస్తామని చెబుతున్నారని బడ్జెట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రుణాలు ఇస్తారో స్పష్టంగా ప్రకటించాలని ఆయన కోరారు. మైనార్టీలకు ఇచ్చిన ఏ హామీ నేటి వరకు నెరవేరలేదని చంద్రబాబు గారి పట్ల నమ్మకంతో ముస్లింలు ఓటేశారని ముస్లింల ఆశలను చంద్రబాబు నిజం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ప్రభుత్వం వెంటనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసి పేద ముస్లింలకు రుణాలను సత్వరమే అందజేయాలని ఆయన కోరారు. లేనియెడల ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్‌లపై పరదాలు కప్పుకోవాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** కంకర ట్రాన్స్పోర్ట్ వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలో రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే రోడ్ల మీద పడిన రాళ్ల వలన వాహనాల రాకపోకలకు, పారిశుధ్య పనులకు తీవ్ర ఆటంకంగా ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల కోసం కంకర, ఇసుక తరలించే వాహనాలు ట్రక్ లపై ఏవిధమైన కవర్ చేయకపోవడం వలన రోడ్ల మీద పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక తప్పనిసరిగా ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నల్లపాడులో పలు ప్రాంతాల్లో పర్యటించి, సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజలకు కార్యదర్శులు జవాబుదారీగా ఉండాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రోడ్లు లేదా డ్రైన్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కంకరగుంట ఆర్యూబి దగ్గర రైల్వేట్రాక్ వైపు వ్యర్థాలు ఉండడం గమనించి సంబందిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు ప్రాంతంలో వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**తెనాలి, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో రెండు వేల మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికిట్ ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ వల్లూరు లక్ష్మీపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రోటరీ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. చేతి పనివార్లకు వారు ఇస్తున్న చేయూత, స్కూలు విద్యార్థులకు స్కాలర్షిప్లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు హర్షనీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని వినాయక బొమ్మలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేయడం కానీ దానికి సింథటిక్ రంగులు వేయడం వలన అనర్థాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ సింథటిక్ కలర్లు కలిపినటువంటి ప్రతిమలను చెరువులలో కాలువలలో నదులలో కలిపినప్పుడు నీరు కలు షితమై ఆ చెప్పు దీనివల్ల పశుపక్షాదిలే కాక ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. నిమజ్జనం చేసేటప్పుడు వినాయకుని బొమ్మకు అలంకరించి పోలను విడిగా కంపోస్టులు కలపాలని కోరారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా రోటరీ క్లబ్ తరపున మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్




కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళి, పావులూరు రాంబాబు,ఐపిపి ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్,అర్జున రాజేంద్రప్రసాద్ కిరణ్ శ్రీధర్ సుబ్బారావు కీట్స్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# వడ్డెరల సంక్షేమం కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం వడ్డెర నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వడ్డెరుల సంక్షేమం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే గళ్ళా స్పష్టంగా వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రతి వడ్డెర కుటుంబం ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు పొందేలా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోంది. వడ్డెరుల సంక్షేమం, అభివృద్ధిని ప్రతి దశలో ముందుగా ఉంచడం తెలుగుదేశం పార్టీ ధ్యేయం. వడ్డెరుల అభ్యున్నతే పార్టీ అభివృద్ధి భావజాలానికి ప్రతీక" అని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వడ్డెరుల కోసం గృహాలు, విద్యా వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేసింది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి వడ్డెరుల సమాజాన్ని సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు, చంద్రగిరి బాబు, చెంబేటి మణికుమారీ, బత్తుల జాన్ సైదా, ఓర్స్ శ్రీను, బుజ్జి మేస్త్రి, పల్లెపు శివ, పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.





## జలజీవన్ మిషన్ పరిశీలన

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** జలజీవన్ మిషన్ కింద జరిగిన పనులను డిపిఓ నాగేశ్వరావు నాయక్ పరిశీలించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జల జీవన్ మిషన్ మానిటరింగ్ కమిటీ టీములోని వారు డిపిఓ, ఎండిఓ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ తనిఖీ చేశారు. పెదకూరపాడు లోని పనులు తనిఖీ చేశారు. నీరు వస్తుందా లేదా గృహాలకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సోమయాజులు, డి ఈ శ్రీనివాసరావు, ఈవో పి ఆర్ డి శరత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామారావు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పత పచ్చి కదిలీ ఫల -గణేష్



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణమునకు చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు మన బొద్దుచెర్ల ప్రసాదరావు ప్రతి పండగలకు సాంప్రదాయంగా ఈ సంవత్సరం వినాయక చవితికి తనదైన శైలిలో ఊహించి సృజనాత్మకంగా బొమ్మల వేయటం మనం గతంలో కూడా చూశాం అందులో భాగంగా "కదిలి-ఫల- గణేష్" అని నామకరణం చేసి బొమ్మ గీయడం జరిగింది కదిలి ఫలం అనగా అరటిపండు కదిలి ఫలములచే గణేష్ బొమ్మ చెప్పిన చట్టం జరిగింది ఈయన ఇంతకుముందు ఇలాగే చాలా రకాలుగా వివిధ ఆకుకూరతులలో విభిన్నంగా గీయడం జరిగింది ఈ చిత్రాన్ని వినుకొండ ప్రజలు ప్రముఖులు తిలకించి అభినందనలు తెలిపారు వారి సృజనాత్మ కత హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# గీతాంజలి విద్యార్థుల గణపతి మానవహారం

**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక గీతాంజలి స్కూల్స్ విద్యార్థులు వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని గణపతి రూపంలో చేసిన మానవహారం విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులకు ఎంతో ఇష్టమైన పండుగలలో వినాయక చవితి ఒకటి అని ఈ పండుగని ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు అని అందుకే చిన్నారుల ఆనందం కోసం ఈ గణపతి మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఆలాగుననే ప్రతి ఒక్కరూ ఈ వినాయక చవితి సందర్బంగా కెమికల్స్ తో తయారు చేసిన విగ్రహాలు మరియు ప్రతిమలు కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలు మరియు ప్రతిమలనే వాడి పర్యావరణ పరిరక్షణ కొరకు సాయపడవలసినదిగా కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అనాధ శవానికి ఆదర్శ ఫౌండేషన్ అంత్యక్రియలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాశీనాయన సత్రం వద్ద ఆగస్టు 24వ తేదీన మరణించిన ఆమె నీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది . పోలీసు వారి ద్వారా సమాచారాన్ని అందుకొని అనాధ శవానికి అన్ని తనై ఆదర్శ ఫౌండేషన్ స్పందించింది సందర్భంగా పివీ సురేష్ బాబు మాట్లాడుతూ అనాధ శవాల అంత్యక్రియలో పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు చనిపోయిన వారికి మనకు ఏ రుణాను బంధం ఉన్నదో అని పిస్తుంది ఇలాంటి కార్యక్రమాలకి ఆదర్శ ఫౌండేషన్ మరియు మానవ సేవా సమితి స్పందిస్తున్నందుకు ఆ సంస్థ సభ్యులకి ప్రేమ పూర్వక సర్వీస్ సెల్యూట్ చేస్తున్నాం ఈ పుణ్య కార్యంలో గౌరవాధ్యక్షులు పీవీ సురేష్ బాబు వ్యవస్థాపక అధ్యక్షులు పువ్వాడ కృష్ణ, ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు గుంటకల అంజి, నరగాయపాలెం అంజి, గుంటకల నాగరాజు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం! పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ హితం కోసం మట్టి వినాయకుని ప్రతిమలు,అవగాహన పోస్టర్లను గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, నగర పాలక సంస్థ 18వ డివిజన్ కార్పోరేటర్ నిమ్మల వెంకట రమణ , జనసేన పార్టీ గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అందుకు తగ్గట్టుగా మట్టి వినాయకుని ప్రతిమలను తమ పూజలలో వినియోగించాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మల వెంకట రమణ గారు మాట్లాడుతూ వాయి కాలుష్యం కోరల్లో చిక్కుకోకుండా ఉండేందుకు గుంటూరు నగర ప్రజలలో చైతన్యం నింపుతూ ప్రతీ ఏడాది మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



## వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నసీర్

**పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడంపై హర్షం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వినాయకచవితి పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వినాయకచవితి పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందించడం చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. పండుగ తొలి రోజు నుంచి నిమర్జనం వరకు ఎలాంటి విఘ్నాలు లేకుండా నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరికీ గణనాథుని నిండు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు ఫినిక్స్ మాల్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ "ప్లాస్టిక్ గణపతులను వదిలి, సహజ పదార్థాలతో తయారైన మట్టి విగ్రహాలను ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించవచ్చని, ప్రతి చిన్న ప్రయత్నం ప్రకృతి కోసం పెద్ద మార్పు తెస్తుందన్నారు. పండుగ సమయంలో ఈ విధమైన ప్రయత్నాలు భవిష్యత్తు తరాల కోసం స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, తులసి యోగేష్, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ఛానల్ విస్తరణ పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

జరిగే పనుల ఆధారంగా బిల్లులు విడుదలవుతాయి.

**పెమ్మసాని చొరవ**

సాధకుడు సంకల్పిస్తే సాధించలేదనిది లేదన్న నానుడి మరోసారి ఎప్పటికప్పుడు రుజువవుతోం ది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పార్లమెంట్లో పాదం మోపిన పెమ్మసాని తన ఒక్కో అడుగును అభివృద్ధి దిశగా సాగిస్తున్నారు. అందులో భాగంగానే ఏళ్ల నాటి కలను సాధిస్తూ గుంటూరు ఛానెల్ అభివృద్ధికి రాష్ట్ర 2024-25 బడ్జెట్ నుంచి నిధులు సేకరింపజేసుకోవడంలో సఫలీకృతులయ్యారు. అక్కడితో ఆయన తన డ్యూటీ అయిపోయిందను కోలేదు. జిల్లా యంత్రాంగం చేపట్టాల్సిన ప్రతీ పనిని రివ్యూ చేస్తూ, ఎప్పటికపుడు పరిష్కారాలకు కృషి చేసు బిన్నారు. ఇపుడు భూసేకరణకు ఎదురవుతున్న అడ్డంకులను కూడా ఆయనే దగ్గరుండి పరిష్కరించిన కారణంగా ఫారం-6(ఏ) కు మార్గం సుగమమైంది. తద్వారా విస్తరణ పనులు వేగం పుంజుకున్నాయి. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ , జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అలాగే స్థానికంగా తమ ప్రయత్నాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు పెమ్మసాని ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని బలుసుపాడు ప్రాథమిక పాఠశాల నందు "డిలైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్" ద్వారా వేమవరపు రమేష్-నినీషా విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు మంగళవారం పంపిణీ చేశారు. వాటితో పాటుగా స్లేట్లు,నోట్ బుక్స్, పెన్సిల్స్, ఎరేజర్స్ ,జామెంట్రీ బాక్స్, క్రయాన్స్ మొదలగు వస్తువులను అందించారు. గ్రామ సర్పంచ్ నల్ల మేకల సాంబశివరావు మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థులకు "డిలైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్" ఎంతో సహకారంగా ఉందని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.శ్రీనివాసరావు, టీచర్ కోటేశ్వరి ను అభినందించారు. టిడిపి నాయకులు ఘంటా ప్రతాప్, మద్దినేని చెన్నారావు, 75 తాళ్లూరు క్లస్టర్ సిఆర్ఎంటి శివ పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మదర్ థెరిసా జయంతి వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సేవకు ప్రతిరూపంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత సెయింట్ మదర్ థెరిసా జయంతి వేడుకలు పల్నాడు రోడ్డులో గల విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై, మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవ సేవలకు చిహ్నంగా నిలిచిన మదర్ థెరిసా జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సేవా సంస్థల ప్రతినిధులు, రాజకీయ వర్గాల నుంచి విస్తృత మందం పాల్గొన్నారు. మదర్ థెరిసా తన జీవితకాలంలో 1979లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు, మరియు 2016లో భారత రత్న గౌరవాన్ని పొందారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థ ద్వారా లక్షలాది మంది నిరుపేదలు, రోగులు, అనాథలకు సేవలందించారు. ఆమె సేవలు ప్రపంచవ్యాప్తంగా 123కి పైగా దేశాల్లో విస్తరించాయి, మరియు ఆమె ద్వారా 4,000కి పైగా మిషనరీలు పనిచేస్తున్నాయి అన్నారు. మదర్ థెరిసా చేసిన మానవతా సేవలను స్మరించుకోవడం సమాజానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. "మదర్ థెరిసా 'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని పాటించి, నిస్సహాయులకు, నిరుపేదలకు ప్రేమామృతాన్ని పంచారు. ఆమె జీవితం మనకు సేవా భావాన్ని చాటుకుంటుంది. మన ప్రాంతంలోని ప్రజలు ఆమె సేవా ఆదర్శాన్ని అనుసరించి, స్థానిక సమస్యల పరిష్కారంలో ముందుండాలి" అని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లోనూ జనసేన ప్రభావం

**– జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

అవినీతి, కుల పిచ్చి, ప్రజాధన దోపిడీయే పరమావధిగా కునారిల్లుతున్న నేటి రాజకీయాల్లో నీతి నిజాయితీ పరుడు నిస్వార్ధ సేవకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అయన వ్యాఖ్యనించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖలో పార్టీ విస్తృత సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జనసైనికులు బద్రి ఆధ్వర్యంలో రూపొందించిన సేనతో సేనాని పోస్టర్లను మంగళవారం స్థానిక సంగడిగుంటలో అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంలో జనసేన కీలక పాత్ర పోషించిందన్నారు. గత వైసీపీ ఆరాచకాలకు ఏదురొడ్డి నిలిచి ప్రజల పక్షాన పోరాడిన జనసైనికుల త్యాగాలను చరిత్ర మరువదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరుగుతున్న పార్టీ మొదటి విస్తృత సమావేశాలు కావటంతో పార్టీ నేతల్లో , జన



సైనికకుల్లో , వీరమహిళల్లో ఉత్సాహం నెలకొందన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై మరియు భవిష్యత్ కార్యాచరణపై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారన్నారు. ప్రముఖ నేతలు, క్రియాశీలక కార్యకర్తలు, వీరమహిళలు, ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో ఈ సమావేశాలకు పెద్దఎత్తున తరలిరానున్నారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో వెంకట్, పవన్, కోటేశ్వరరావు, సత్యం, శ్రీకాంత్ సత్యనారాయణ, స్టూడియో బాలాజీ, జక్కా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుల హైస్కూల్లో హెచ్ఐవి ఎయిమ్స్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**– జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో హెచ్ఐవి /ఎయిడ్స్, మత్తు పదార్ధాల వినియోగం విరమణ పై అవగాహనా కార్యక్రమము**







**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, మత్తు పదార్ధాల వినియోగం విరమణ పై అవగాహన కార్యక్రమం వినుకొండ లోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి హెడ్ మాస్టర్ చెన్నప రెడ్డి , అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్ధులు, వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ సురేష్ పాల్గొనటం జరిగింది. చెన్నప రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్ట రిత్య నేరమని తెలియ జేసారు. ఐసిటిసి కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని విద్యార్థిని, విద్యార్ధులను కోరారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఒఆర్డబ్ల్యులు ఆషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. ఎల్ టి రోజా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి కోరారు. స్టాఫ్ నర్స్ కళావతి హెచ్ఐవి/ఎయిడ్స్ పై మూఢ నమ్మకాలు, అపోహలు గురించి మాట్లాడారు. ఒఆర్డబ్ల్యులు జయ హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. పిఈ లు జక్రయ్య, రమేశ్, విజయ పాల్గొన్నారు

# న్యాయవాదుల అక్రమ నిర్బంధాన్ని ఖండించిన సత్తెనపల్లి న్యాయవాదులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** బాపట్ల న్యాయవాది తలకాయల విజయ్ కుమార్ ను బాపట్ల పట్టణ పోలీసులు దుర్భాషాలాడటం, అక్రమ నిర్బంధాన్ని సత్తెనపల్లి న్యాయవాదు లు తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సత్తెనపల్లి తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద అందరు చేరి, నాలుగు న్యాయస్థానాల్లో విధులను బహిష్కరించి, బాపట్ల లో న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది తలకాయల విజయ్ కుమార్ ను అక్కడ పట్టణ సి. ఐ రాంబాబు, ఎస్. ఐ విజయ్ కుమార్ లు దుర్భాషాలాడి అనంతరం అక్రమ నిర్బంధం చేయటాన్ని బార్ అసోసియేషన్ ముక్త కంఠంతో ఖండించి, అనంతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, కార్యవర్గం చిన్నం మణి బాబు, షేక్ జానీ ఖాజావలి, షేక్ నాగులా , మహంకాళి కోటేశ్వరమ్మ, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, సయ్యద్ అబ్దుల్ రహీమ్, దివ్వెల శ్రీనివాసరావు, జూపల్లి శేషయ్య, జొన్నలగడ్డ విజయ్ కుమార్, రాజవరపు నరసింహరావు, గుజ్జర్లపూడి సురేష్, ఇ.ఏడుకొండలు, బాదరబోయిన వెంకటేశ్వర్లు, ఆకుల నాగార్జున,ఎక్కిరాల మురళీ, వీరాంజనేయులు, సాయి శ్రవణ్ పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ జన్మదిన వేడుకలు

**– ముఖ్య అతిదులుగా హాజరైన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, మాచర్ల అధ్యక్షుడు శ్రీరామ్ మూర్తి**

**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం విజయపురిసౌత్ కు చెందిన సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిదులు గా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ్మూర్తి, పలువురు సీనియర్ పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యాధరణి మురళి, పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ కష్టేఫలి అనే నినాదంతో ఎంతోకాలంగా పాత్రికేయ రంగంలో తనదైన శైలిలో రాణిస్తున్న పాత్రికేయుడు విజయ్ అన్నారు. సాధారణ రిపోర్టర్ నుంచి జిల్లా బ్యూరో ఇన్చార్జి స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, శేషు,పీవీఆర్ యాదవ్, ఇల్లూరి పుల్లారెడ్డి, ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, సంతవరపు లక్ష్మీనారాయణ, కుందూరు శ్రీనివాసరెడ్డి, గట్ల కోటిరెడ్డి, బి.శ్రీనివాసరావు, చంద్రారెడ్డి, బుట్టి అక్కయ్య, ముక్కంటి, రవికుమార్, ఆర్కే, చంద్రశేఖర్, శ్రీకాంత్, మణికంఠ, కలుకూరి నాగేంద్రబాబు, శివ పలువురు పాల్గొన్నారు.



# కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టాలి

**– చందు జనార్దన్ రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డి మాండ్ చేశారు. మంగళవారం విజయవాడ లో గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కాపు జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డిమాండ్ తో జరిగిన సమావేశానికి చందు జనార్దన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి ఎస్ సి,ఎస్ టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా నామ కరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్దన్ తీర్మానం ప్రవేశ పెట్టగా సమావేశం ఏక గ్రీవంగా ఆమోధించింది. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు సంస్థల కు ఇప్పటికే మహోన్నత వ్యక్తుల పెర్లు పెట్టారని వారిని గౌరవించి ఆహ్వానిస్తామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాపులను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అని పిలుపునిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారని చందు జనార్దన్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తేగా తద్వారా కేంద్రంలో అధికారం తెవడానికి కూటమి కారణం అయ్యిందని ఈ విజయం పెద్దన్న పాత్ర పోషించడం ద్వారానే సాధ్యం అయ్యిందని గుర్తు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పెద్దలు పవన్ కళ్యాణ్ , గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్ లక్షలది వంగవీటి రంగా అభిమానుల మనోభావాలను గౌరవించి కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా నామకరణం చెయ్యాలని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలో వంగవీటి రంగా విగ్రహం ఉన్న పరిస్థితి నెలకొందని నేటి యువత రంగాగారి పట్ల అభిమానం పెంచుకొని గ్రామాల్లో ప్రతి బజార్ లో ఒక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అటువంటి నాయకుడ్ని గౌరవించు కోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని కోరారు. జేఏసీ సమావేశం లో పాల్గొన్న ప్రతి నాయకులు కృష్ణ జిల్లాకి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,చెన్ను పాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేత లు చంటి, బాబీ, నీలిబండ్ల బాల, రాజనాల బొబ్జి,రామాయనపు సాంబయ్య,నీలిబండ్ల రాజు,నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమామిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ,శశి భూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయి వర ప్రసాద్,ఆకుల తిరుమల రావు, కామ్మేల రజిని, తన్నేరు శివశంకర్, నీలిబండ్ల రాజు,కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్,కొక్కిరాల సంజీవ్, నరహరి,కేతినీదు భాస్కర్,మసా బత్తుల శ్రీనివాస్,కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్,పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ,కంది నాయుడు, కాళ్లపాలెం బుజ్జి,ముళ్ళపూడి నాగేశ్వర రావు, రాంబాబు, లంక రాంబాబు తాసితరులు పాల్గొన్నారు.

## O B C మహిళలకు సబ్ కోటానిస్తూ

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసిన తరువాతే అమలు జరపాలన్న" ప్రధాన డిమాండ్ పై, ఈనెల 30 వ తేదీ విశాఖపట్నంలో జరుగు "మహిళల నిరాహార దీక్ష"లను జయప్రదం చేయాలని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ బీసీ మహిళా లోకానికి పిలుపునిచ్చారు. ఈరోజు గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ, జాతీయస్థాయిలో జన గణన లో కులగణన జరిగి,ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లను అమలు జరపాల్సి ఉన్నదన్నారు. అనాదిగా భారతీయ ఆధిపత్య– పెత్తందారీ సమాజంలో, ఓబీసీలు మొత్తంగా సామాజిక అణచివేతకు–ఆర్థిక దోపిడీకి గురై,అన్ని రంగాలలో–అన్ని విధాలా వెనుకబడి ఉన్నారన్నారు. కావున మహిళా రిజర్వేషన్లను దేశంలోని అన్ని వర్గాల మహిళలతో కలిపి 33 శాతం ఇవ్వడం వలన,బలహీన వర్గాలకు చెందిన ఓబీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎందుకంటే విద్యా పరంగా – సాంఘికంగా – ఆర్థికంగా వెనుకబడిన ఓబిసి మహిళలు,అగ్రకుల మహిళలతో పోటీపడి ఎన్నికలలో గెలవడం అసాధ్యమన్నారు. పార్లమెంట్ చట్టం చేసిన విధంగా ఉన్నదున్నట్లు అమలు చేస్తే,100 శాతం అగ్రకుల మహిళలతోనే పార్లమెంటు నింపబడుతుందన్నారు. ఓబీసీ మహిళలు ఒక్కరు కూడా నేటి ధనాధిక్య–పెత్తందారీ వర్గ రాజకీయాలలో పాల్గొని,అగ్రకుల మహిళలను ఓడించి,



చట్టసభలలో అడుగుపెట్టగలిగే పరిస్థితి లేదన్నారు. అన్ని విధాల బలమైన ఓసి మహిళలతో, బలహీన వర్గాల మహిళలు పోటీ పడలేరని పునరుద్ఘాటించారు. అందుకే ఓబిసి మహిళలకు సబ్– కోటానిస్తూ, సవరణ చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,వెనుకబడిన తరగతుల మహిళలు ఉద్యమించాల్సి వచ్చిందని తెలియజేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు గారు, జిల్లా యువజన నాయకులు చల్లా హనుమంత రావు తదితరులు పాల్గొని, ఈనెల 30వ తేదీన, విశాఖలో జరుగు బీసీ మహిళల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు.

## ప్రభుత్వాస్పత్రి సమగ్ర అభివృద్ధి కోసం తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి

**గుంటూరు నగర ప్రతినిధి :** రాష్ట్రానికే తలమానికమైన గుంటూరు ప్రభుత్వాస్పత్రి సమగ్ర అభివృద్ధి కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నరు. పేద రోగులకు సంజీవనిగా ఉన్న ఈ ఆస్పత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ మంత్రితోపాటు వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఎమ్మెల్యే నసీర్.. మంగళవారం సెక్రటేరియట్ లో మరోసారి మంత్రి సత్యకుమార్ కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పేద రోగులకు అత్యంత కీలకమైన వైద్య సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రికి ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ అందిస్తోన్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలతో జీజీహెచ్ లో రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నమని వివరించారు. ఈ క్రమంలో మార్కాపురం పీడియాట్రిక్ సర్జరీ సెంటర్ లో హెచ్ డీ ల్యాప్‌టాప్ సెట్, లాపరోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ సెట్, మదనపల్లె జీజీహెచ్ లోని పిల్లల శస్త్రచికిత్స నిపుణులు లేనందున అక్కడ హెచ్ డీ ల్యాప్ సెట్‌లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని జీజీహెచ్ కు తరలించాలని కోరారు. నెల్లూరులో 80 సిరంజి పంపులు ఉపయోగంలో లేవని, వీటిలో 50 గుంటూరు జీజీహెచ్ కు అందించాలని విన్నవించారు. కార్డియాక్ డయాగ్నస్టిక్ సేవల బలోపేతానికి ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ, ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ ( పరికరాలు అవసరమని తెలిపారు. ట్రామా కేర్ సేవలను వేగవంతం చేయడానికి డెక్కన్ కంపెనీ ఆర్థో ట్రామా బ్లాక్ పరికరాల సేకరణ వేగవంతం చేయాలని కోరారు. ఆస్పత్రిలో అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం 4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని విన్నవించారు. జీజీహెచ్‌లో రోగులకు సేవలందించేందుకు FNO/MNO 120 పోస్టులు



అవసరమని, వీటిలో 62 మంది సభ్యులకు ఆమోదం ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో అనస్థీషియా యూనిట్ అవసరమని, ప్రతి యూనిట్‌లో 1 ప్రొఫెసర్, 5 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ సౌకర్యాల కల్పన ద్వారా జీజీహెచ్ లో మరింత వైద్య సేవలందించవచ్చని విన్నవించారు. ఎమ్మెల్యే నసీర్ విన్నవించిన అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్ కు తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## మాట ప్రకారమే మెగా డీఎస్సీ నిర్వహించం : కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించాం....పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించాం, ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డాం...యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడు... అవన్నీ తట్టుకుని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులను నారా లోకేష్ తెస్తున్నారని కితాబు నిచ్చారు. 2014–19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వం...చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు జరిపి 1,80,208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందినవారే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసింది. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించింది. 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశా%శీ%. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశా%శీ%. 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశా%శీ%. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చింది...2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టీచర్ పోస్టులు 23 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని మెగా డీఎస్సీ ఇస్తానని యువతకు జగన్ రెడ్డి హామీనిచ్చి, అధికారం చేపట్టిన 4 ఏళ్ల 9 నెలల తరువాత 2024



ఎన్నికలకు సరిగ్గా 2 నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడు...ప్రతి ఏడాది డీఎస్సీ అని, అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా. మెగా, జంబో, మినీ డీఎస్సీ అని కాలం గడిపేసిన దగాకోరు జగన్ రెడ్డి అని విమర్శించారు. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురి చేసిన ఘనుడు జగన్ రెడ్డి. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు పెట్టడానికి ప్రణాళిక చేసిన తుగ్లక్ దేశంలో ఎక్కడైనా ఉన్నాడు అంటే కేవలం జగన్ రెడ్డి మాత్రమే...నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజార్చాడు. 2013లోనే రద్దు చేసిన అప్రెంటీస్ విధానాన్ని కూడా జగన్ రెడ్డి పునరుద్ధరించాడు. అంటే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లకు రెండేళ్లపాటు పేస్కేలు అమలుచేయకుండా, గౌరవ వేతనంతో సరిపెట్టేలా ప్లాన్ చేసి దగాకోరు జగన్ రెడ్డి. పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు లేకుండా పాఠశాలలు నడిపాడు. టీచర్లు లేకుండా, స్కూల్స్ ఉద్ధరించేశా అని చెప్పుకున్నాడు.. ఇది విద్యా రంగంపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి.... 5 ఏళ్ళు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్/భర్తీ చేయకుండా, యువతని దారుణంగా మోసం చేసిన జగన్ రెడ్డి...స్కూళ్ళకు రంగులు వేసి రంగురంగుల బెంచీలు, కుర్చీలు వేసి.. నాడు–నేడు అని కలర్ ఫుల్ పేజ్ యాడ్లు ఇచ్చుకుంటే విద్యారంగ ముఖచిత్రం మారదు అని వైసీపీ నేతలు తెలుసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,69,642 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై కక్ష సాధించింది నిజామా కాదా.. పిఆర్సి సాధన కోసం ఉద్యోగులు నిర్వహించిన విజయవాడ బిఆర్టిఎస్ రోడ్డు ముట్టడికి ప్రయత్నించిన ఉపాధ్యాయులపై లాఠీ ఛార్జ్ చేయించారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాలు ముందు కాపలా పెట్టించారు... మరుగుదొడ్లను కడిగించారు...మధ్యాహ్న భోజన పథకం నాడు– నేడు పనుల బాధ్యతలను అప్పగించారు... ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని నిబంధన పెట్టింది... ఫోటోలు అప్లోడ్ కాకపోతే షోకాజ్ నోటీసులు ఇచ్చింది... సకాలంలో ఏ ఒక్కనెల జీతాలు ఇచ్చారా.. అని ఆయన ప్రశ్నించారు.

## వేరుశనగ పొట్టు, తృణ ధాన్యాలతో వినాయక విగ్రహం

**– ఓ యువ ఇంజనీర్ ప్రతిభ**





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మానవ మనుగడకు అవసరమైన బాహ్య పరిస్థితులైన..భూమి, గాలి, నీరు, ఆహారం, వెలుతురు, వేడి, చలి లభ్యతనే పర్యావరణం. ఒక జీవరాశిని ప్రభావితం చేసి, మార్పులకు గురిచేస్తూ ఉన్న సజీవ, భౌతిక మూలక పదార్థాల మిశ్రమాన్ని పర్యావరణంగా పరిగణిస్తాం. అయితే ఇప్పుడు పర్యావరణం కాలుష్య కారణంగా మారుతుంది. వినాయక చవితి వేడుకల సంధర్భంగా పర్యావరణ కాలుష్యం మరింతగా పెరుగుతుండటంతో దీని నియంత్రణ కోసం ఓ యువ ఇంజనీర్ వినూత్నంగా అలోచించాడు. కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తూ పర్యావరణహిత వినాయక విగ్రహాలను ప్రోచాహించాలని తలచాడు. సత్తెనపల్లికి చెందిన యువ ఇంజనీర్ గొల్లపల్లి వీరాంజనేయలు. దాని కోసం వంటింట్లో వినియోగించే సామాగ్రితో సరికొత్తగా వినాయక విగ్రహాలను తయారు చేశాడు. వేరుశనగ పొట్టు, సగ్గు బియ్యం, శనగపప్పు, వ్యవసాయ ముడిసరుకులతో విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని రూపొందించాడు. ముందుగా వేరుశనగ పొట్టు, మట్టితో విగ్రహాన్ని ప్రతిమను తయారు చేశాడు. ఆ తర్వాత సగ్గుబియ్యం, శనగపప్పును విగ్రహాన్నికి అద్దుతున్నట్లు చెప్పాడు. ఇలా విగ్రహన్ని రూపోందించటంతో నిమజ్జనం సమయంలో నీరు కలుషితం కాకుండా, నీటిలో కరిగిపోవడం అలాగే జలాచారాలకు ఆహారంగా మారుతాయి అనే ఉద్దేశంతోనే వేరుశనగ పొట్టు,సగ్గు బియ్యం,శనగపప్పు, వ్యవసాయ అందరిత ముడిసరుకు ఎంచుకున్నట్లుగా తెలిపాడు. మట్టితో తయారుచేసిన విగ్రహానికి... రసాయన రంగులు వేయడం వల్ల నీరు కలుషితం అవుతోందని. నిమజ్జన తర్వాత కలుషిమైన నీరు తాగిన పశువులు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశాడు. సాగునీరు కూడా కలుషితం కావటం వలన పంట దెబ్బతిందని రైతులు దిగుబడులు తగ్గి నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు. యువ ఇంజనీర్ పర్యావణానికి చేటు చేస్తున్న రసాయనక వినాయక విగ్రహాల నియంత్రించాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని కోరాడు ఇంజనీర్ వీరాంజనేయలు.

## మహిళ క్రీడాకారిణిలకు సమదుస్తులు బహూకరించిన కిమ్స్ శిఖర హాస్పిటల్స్

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని నరసరావు పేట రోడ్డులోని నిర్మల ( ఐ సి ఎస్ ఈ) స్కూల్ క్యాంపస్ నందు జరుగుచున్న మహిళల సబ్ జూనియర్స్, సీనియర్స్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారిణీలకు గుంటూరులోని కిమ్స్ శిఖరా హాస్పిటల్ మరియు కిమ్స్ చక్ర హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్లు కుళ్ళి జయ కిషన్, డాక్టర్ టి. మహతి లు క్రీడాకారిణీలకు సమదుస్తులు అందించినట్లు పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ రాణి, సుపీరియర్ సిస్టర్ సిసిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ కోశాధికారి, కొల్లి. లక్ష్మీనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, అధ్యక్షులు ఈ శంకర్రావు, కార్యవర్గ సభ్యులు బి చంద్రశేఖర్, జగదీష్ రావు, జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్ ,ఏ. డి. ఆంజనేయులు,పి. డి. రాధాకృష్ణమూర్తి, శ్రీను మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సామాజిక ఐక్యతకు ప్రతీక గణపతి నవరాత్రి వేడుకలు : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈ వినాయక చవితితో అభివృద్ధి విఘ్నాలన్నీ తొలగిపోవాలి: జీవీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్యాత్మికం గానే కాక సామాజిక ఐక్యతకు ప్రతీకగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ శుభ సందర్భంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినుకొండ నియోజకవర్గం, పల్నాడుతో పాటు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన చీఫ్ విప్ జీవీ.. రాష్ట్రంలో మొదటిసారిగా వినాయక మండపాలకు ఉచితవిద్యుత్ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అందుకు చొరవ చూపిన మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విఘ్నాలను అధిగమిస్తూ, సుభిక్షంగా ముందుకు దూసుకుపోవాలన్నదే తన కోరికగా తెలిపారు. బొజ్జ గణపయ్య చల్లని ఆశీస్సుల్లో రాష్ట్రంలోని అన్ని రంగాలు.. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, ఆరోగ్య, క్రీడలు, సాంస్కృతికపరంగా అన్నింటా ముందుకు నడిపిస్తాయన్నారు.

# జిల్లా ప్రజలకు పోలీస్ సిబ్బందికి పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
ఆగస్టు 27 వ తేది బుధవారం జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య, మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని, ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు అదేవిధంగా అసభ్యకర నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదని తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

# వినాయకుడి మట్టి ప్రతిమలు పంపిణీ చేసిన రోటరీ సభ్యులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక గడియార స్తంభం సెంటర్లో నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు వినాయకుడి మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పి.డి.జి.లు కేపీ రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు కపిలవాయి రాజేంద్రప్రసాద్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, జమ్ముల రాధాకృష్ణ, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్.కే.జిలాని మాలిక్, లింగ ఆంజనేయులు, ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో జరిగే ప్రమాదాన్ని నివారిద్దాం అని, వినాయక చవితినీ అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, కోలాహలంగా జరుపుకుంటారనీ, అదేవిధంగా ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మరియు నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్ విశాఖపట్నం నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించుకొని, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని, పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీ పర్యవేక్షణలో మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అని, రేపటి తరానికి ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిద్దామని, ఈశ్వర్ కళాశాల విద్యార్థులకు మెసేజ్ పంపించడం జరిగిందని పేర్కొన్నారు.




# కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలపై ఆకస్మితికి తనిఖీలు





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** నూజెండ్ల మండలంలో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ వారు ఆదేశాల మేరకు ఎరువులు దుకాణాలు తనిఖీలు చేయడం జరిగింది. మండలంలో ఉన్న ఎరువుల డీలర్లు అందరిని పిలిచి ఎక్కడ ఎరువుల సరఫరాలో కృత్రిమ కొరత లేకుండా,రైతు సోదరులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ఎరువులను బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా నిషేదించాలని ఎరువులు వాడకంలో రైతు సోదరులకు విచ్చలవిడిగా వాడకుండా అలాగే ముందు దఫాగా కావాల్సిన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని ఎక్కువగా ఎరువులు తీసుకెళ్లకుండా ఉండమని చెప్పడం జరిగింది పంట కాలంలో తర్వాత అవసరాలకు మళ్లీ ఎరువులు సరఫరా చేస్తామని ఎరువులకు ఎలాంటి ఇబ్బంది లేదని రైతు సోదరులందరికీ తెలియ జేయమని వారికి చెప్పడం జరిగింది అలాగే ఈరోజు ఎరువులు షాపుల్లో తనిఖీల్లో భాగంగా కొత్త నాగిరెడ్డిపల్లి, పాతనగిరెడ్డిపల్లి, లింగముక్కలపల్లి, ఐనవోలు గ్రామాలలో ప్రైవేటు దుకాణాలను మరియు సొసైటిలను MRO G. రమేష్‌కుమార్ అలాగే మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ అలాగే ఎస్సై బీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అక్కడ వారు ఈ పాస్ మిషన్ స్టాకు, స్టాక్ రిజిస్టర్ కి అలాగే గూడెం లో ఉన్న స్టాక్ ను వెరిఫై చేసి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది, ఎరువులు లైసెన్స్ లో ఓ ఫామ్ ఇంక్లూజన్ ఉందా లేదా అలాగే బిల్లులు సరిగా వేస్తున్నారా లేదా అని పరిశీలించడం జరిగినది. అలాగే రైతు సోదరులకు ఎక్కువ మోతాదులో ఎరువులు వాడినట్లయితే భూమి సారవంతం పాడైపోయి క్షారంగా మారే అవకాశం ఉందని మీ షాపుల దగ్గర వచ్చిన రైతులకు కూడా వివరించి చెప్పమని చెప్పటం జరిగినది.

## ఈశ్వర్ కళాశాల

# విద్యార్థులకు మరియు సిబ్బందికి మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో మట్టి గణపతి విగ్రహాలను 457 మంది విద్యార్థులకు మరియు సిబ్బందికి పంపిణి చేసాము అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు ఈ కార్యక్రమం లో కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ, ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలు నీటిలో వేగంగా కరిగిపోతాయని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరిగేందుకు చాలా సమయం పడుతుంది అని, దీని కారణంగా ఆయా ప్రాంతంలో నీరు కలుషితం అవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సంద్భముగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ వివిధ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన వాతావరణం మరియు నీటి కలుషితమై పశువులకు, మత్స్య సంపదకు తీవ్ర పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, కావున ప్రతీ ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలకు పూజలు జరిపి పర్యావరణం కలుషితం కాకుండా కాపాడవలసిందిగా విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ , ప్రిన్సిపాల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హె చ్ గంగాధర్ పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

**– ఏపీయూడబ్ల్యూజే, శ్రీ సాకేత రామ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆనందోత్సాహాల నడుమ ప్రతిఒక్కరూ వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆకాంక్షించారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ, శ్రీ సాకేత రామ మిత్రమండలి అధ్యక్షులు, 4వ మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి కృష్ణ చైతన్య సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీనగర్ మెయిన్ రోడ్డులో గల శ్రీ సాకేత రామ ఎంటర్ప్రైజెస్ నందు వినాయక చవితిని పురస్కరించుకొని ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చెరుకూరి తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎలాంటి కార్యక్రమాలు ఆరంభం చేయాలన్నా గణపతి పూజ చేయడం ఆనవాయితీ అని, ఈ పండుగు నాడు పతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, విశాలాంధ్ర జిల్లా ఇన్చార్జి వీఎల్ నరసింహారావు, ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షుడు కె.వెంకయ్య, నగర కార్యదర్శి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర రావు, ఏ.వీరభద్రరావు, కోశాధికారి షేక్ సుభాని, సహాయ కార్యదర్శులు కె.సుజిబాబు, జి.అప్పారావు, కార్యవర్గ సభ్యులు చెరుకూరి సుబ్బారావు, కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు భజరంగ రామకృష్ణ, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, వాత్సల్య వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశంశెట్టి చంద్రశేఖర్, అట్లూరి ధనుంజయ, షేక్. మున్ని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోధి పాఠశాలలో గణేశుని విగ్రహ తయారీ పోటీ

**– విగ్రహ తయారీ పోటీలో పాల్గొన్న విద్యార్థులు**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
వినాయక చవితి సందర్భంగా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో గణేశ విగ్రహ నమూనా తయారీ పోటీ ఘనంగా నిర్వహించబడింది. వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. పర్యావరణ హితంగా ఉండేలా మట్టి, ఆకులు, పప్పులు, ధాన్యాలు, రంగు కాగితాలు, పూలు వంటి సహజ పదార్థాలను వినియోగించి అద్భుతమైన గణేశ విగ్రహాలను తయారు చేశారు. ఈ పోటీ వినాయక చవితి ముందస్తు వేడుకలలో భాగంగా నిర్వహించబడింది. “సాంప్రదాయం, సృజనాత్మకత, పర్యావరణ పరిరక్షణ”, ఈ మూడింటినీ ఒకే వేదికపై కలిపిన ప్రత్యేకమైన కార్యక్రమంగా నిలిచింది.
విజేతలకు బహుమతులు ప్రకటించగా, పాల్గొన్న వారందరినీ పాఠశాల యాజమాన్యం ప్రశంసించింది. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పండుగ వాతావరణం నెలకొని, గణనీయమైన ఉత్సాహం కనబరిచారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. పిల్లల కు యాజమాన్యం వారు స్వీట్స్ పంచారు.




## వివా విద్యార్థుల మట్టిగణపతి తయారీ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** చిన్నారులలో పర్యావరణ అనుకూల ఆలోచనలను పెంపొందించేందుకు " మట్టి వినాయకుని పూజిద్దాం! భూమాతను రక్షిద్దాం'' అంటూ వివా ది స్కూల్ నందు విద్యార్థులకు మట్టిగణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విగ్రహాల తయారీ విధానాన్ని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 400 మంది విద్యార్థులు అందమైన వినాయక విగ్రహాలను తయారు చేశారు. నిర్ణీత సమయంలో ఆకర్షణీయ విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల సర్యావరణానికి హాని కలుగుతుందని, సాంప్రదాయక మట్టి వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎలేటి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సిహెచ్ సరళ, ఐబి సంధానకర్త కె.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతమ్స్ బ్లూమ్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలు




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో కాలువ కట్ట వద్ద ఉన్నటువంటి గీతమ్స్ బ్లూమ్స్ ఏసీ క్యాంపస్ నందు వినాయక చవితి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాల పాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు వినాయక చవితి వేడుకలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ, పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారన్నారు. భాద్ర పదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ప్రతిరోజూ వేద శ్లోకాలు , ప్రార్థనలు, పూజలు జరుగుతాయన్నారు. చివరి రోజు ఊరేగింపులు, విగ్రహ నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**– ఎమ్మెల్యే యరపతినేని, కన్నా నాగరాజు**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, గుంటూరు మాజీ మేయర్, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కన్నా నాగరాజు చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు ఐడీబీఐ బ్యాంక్ ఫర్నిచర్ వితరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని న్యూ బ్యాంక్ కాలనీ కాండ్రు కమల మున్సిపల్ హైస్కూల్లో ఐడీబీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ సామాజిక భద్రత( సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాండ్రు కమల హైస్కూల్ తో పాటు వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్, వెంకటరెడ్డి పాలెం ఎంపీపీ పాఠశాలలకు సుమారు లక్షా 75 వేల రూపాయలు విలువైన బీరువాలు, టేబుళ్లు, ర్యాకులు, కుర్చీలు అందజేశారు. ముఖ్య అతిథులుగా ఐడీబీఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సాయి కృష్ణ, మంగళగిరి, తాడేపల్లి మండలాల విద్యాశాఖ అధికారులు ఉషారాణి, నాగేశ్వరరావు హాజరయ్యారు. బ్యాంక్ రీజినల్ మేనేజర్ సాయి కృష్ణ చేతుల మీదుగా బీరువాలు, ఫర్నిచర్‌ను ఆయా విద్యాసంస్థ ప్రతినిధులకు అందజేశారు. అనంతరం సాయి కృష్ణ మాట్లాడారు. బ్యాంక్ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దే విద్యాలయాలకు ఉపయోగపడే ఫర్నిచర్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎంఈఓ లు ఉషారాణి, నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంక్ అందించిన ఫర్నిచర్ తో విద్యాసంస్థలలో ఉన్న ఫర్నిచర్ కొరత కొంత వరకు తగ్గిందన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం నాగార్జున, బ్యాంక్ బ్రాంచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కల్వర్టు పనుల వేగం పెంచండి



**తెనాలి, మేజర్ న్యూస్ :**
కల్వర్టు నిర్మాణ పనులు వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీపతిరావు ఆదేశించారు. పట్టణంలోని 26 వ వార్డులో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతంగా నాణ్యతా లోపం లేకుండా చేయాలని ఆదేశించారు. కల్వర్టు పనుల కారణంగా రైతాంగం సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనంతరం పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు.

## బార్ టెండర్లు గడువు పొడిగింపు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పల్నాడు జిల్లా నరసరావుపేట తెలియచేయునది ఏమనగా గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారము ఓపెన్ క్యాటగిరీలోని (49) బార్ లైసెన్సుల కొరకు స్వీకరించబడుతున్నటువంటి అప్లికేషన్ల తేదీ 26.8.2025 నుండి 29.8.2025 సాయంత్రం 6 గంటలకు వరకు పొడిగించడం అయినది. అలాగే గీత కులాలకు సంబంధించినటువంటి (5) బార్లకు అప్లికేషన్ల తేదీ 29.8.2025 సాయంత్రం 5 గంటలకు వరకు సమయం ఉన్నది. అలాగే ఓపెన్ కేటగిరి మరియు రిజర్వుడ్ బార్లకు సంబంధించిన లాటరీని 30.08.2025 తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఉదయము 8.00 గంటలకు లాటరీ తీయబడును అని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ కే. మణికంఠ తెలిపారు.

## పెదవడ్లపూడి లో రూ. 4.50 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కు అందజేత

**– బాధితుని ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన నాయకులు**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం, పెదవడ్లపూడి కి చెందిన ముసునూరి గోపాలరావుకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 4.50లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజురైంది. టీడీపీ నాయకులు బాధితుని ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్,మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్,జాలాది సందీప్, మొద్దుకూరి రమేష్, బొర్రా శ్రీకాంత్,కొప్పాక ఓంకార్, గుంటూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**– ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఉమ్మడి కూటమి నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి అందరూ మట్టి గణపతి విగ్రహాలని వినియోగించాలని కోరారు..
డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ విజయవంతుడైన గణపతి స్వరూపంలో మనం ఆరాధిస్తున్న ఈ పవిత్ర పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి. కానీ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మనం అందరం బాధ్యత వహించాలి. ప్లాస్టిక్ గణపతి విగ్రహాల వాడకం వల్ల విషాదర్శనలు జరిగే ప్రమాదాన్ని మనం గుర్తుంచుకోవాలి. కాబట్టి, మట్టి గణపతి విగ్రహాలను ఎంచుకోవడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించుకుందాం" అని అన్నారు.

## నారా లోకేష్ సొంత నిధులతో ఆత్మకూరు గంగానమ్మ ఆలయంలో బోర్ ఏర్పాటు

**– మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూరు గ్రామస్తులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో ఆత్మకూరు గ్రామంలో వేంచేసి ఉన్న గంగానమ్మ ఆలయంలో బోర్ ఏర్పాటు చేయించారు. ఆలయంలో నీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులను గ్రామస్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే రూ. లక్షా 50 వేలతో బోర్ ఏర్పాటు చేయించారు. అలాగే ఇదే గుడిలో ఉత్సవానికి 8 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు, దీనితో గ్రామస్తులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడూతూ మంత్రి నారా లోకేష్ తాగునీటి సమస్యలున్న ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు జలధార పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్లు, తాగునీటి బోర్లు ఏర్పాటు చేయిస్తూ తాగునీటి పరిష్కరానికి చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్, బూత్ కన్వీనర్ మాన్యం సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శానం మాణిక్యరావు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ తాత కోటయ్య, నీటి సంఘాల నెంబరు మాన్యం ఏడుకొండలు, బూత్ కన్వీనర్ గద్దె రామస్వామి, టిడిపి సీనియర్ నాయకులు గద్దె రాజరాజేశ్వరావు, గ్రామ ఉపాధ్యక్షులు పడమటి దుర్గారావు, వేణుగోపాలస్వామి చైర్మన్ మోతుకూరి రవి కుమార్, వేణుగోపాల్ స్వామి నెంబర్లు మాన్యం సాంబయ్య, కుందే రామాంజనేయులు, శివాలయం టెస్ట్ బోర్డ్ నెంబరు జొన్నకూటి శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకుడు బొమ్ము శంకర్ రెడ్డి, జాలాది నాగేశ్వరావు, తాటిపాముల ఆదిశేషు, గంగానమ్మ తల్లి గుడి పూజారి జొన్నకూటి సాంబశివరావు, పడమటి పుల్లారావు, యార్లగడ్డ సాంబశివరావు, తమ్మిశెట్టి రమణయ్య, బిట్రా మోహన్, ఆకాశం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి

**– డీసీఎంసీఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు**

**గుంటూరు మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని డీసీఎంసీఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు సూచించారు. గుంటూరు నగరం నగరంపాలెం రిలయన్స్ మార్కెట్ ఎదురుగా మంగళవారం మట్టి గణపతి విగ్రహాలు ప్రజలకు పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా, మట్టి గణపతి వినియోగం ద్వారా కాలుష్యాన్ని తగ్గిస్తూ సంప్రదాయాన్ని కొనసాగించడం, పర్యావరణ పరిరక్షణలో సానుకూల మార్పు సృష్టించింది.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంట పెద్దఅబ్బాయి, టీడీపీ అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు, టీడీపీ కార్యదర్శి తాడివాక సుబ్బారావు, 44వ డివిజన్ అధ్యక్షులు కన్నసాని రాజా, అడపా బాబు, కరంగి అనిల్ గుంటూరు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు, కోసనా సురేష్, రాజా, యక్కిట్ల శ్రీను 47 డివిజన్ ప్రధాన కార్యదర్శి, రాజా, మాదాసు గోపి కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ చేయూత

**– మంత్రి నారా లోకేష్ సహకారంతో బడ్డీకొట్లు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేత**

**– మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు చెందిన పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలను మంగళవారం అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ మస్తానికి బడ్డీకొట్టు, 3వ వార్డుకు చెందిన జంజనం లక్ష్మికి, భార్గవ్‌పేటకు చెందిన చింతక్రింది దుర్గరావు, మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆకురాతి ఉమామేరీకి టిఫిన్ బళ్లు, 19వ వార్డుకు చెందిన పందెటి వెంకటేశ్వరమ్మకు, 30వ వార్డుకు చెందిన మైలా సాంబయ్యకు తోపుడు బళ్లు, 28వ వార్డుకు చెందిన మరగానికి వెంకటేశ్వరరావుకు ప్లాట్ ఫామ్ రిక్షా అందజేశారు. త?మ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు.



ఈ సందర్భంగా పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, షేక్ ఖదీర్ బాషా (బుజ్జి) డిడ్ల సత్యానందం, పేరం ఏడుకొండలు, వంగర హనుమాన్, చెల్లూరి సత్యన్నారాయణ, భైరబోయిన శ్రీనివాసరావు, భైరబోయిన శివ శంకర్, తురక వీర శేఖర్, యుద్ధం అప్పారావు, ఎండీ ఆరిఫ్, తోట కరుణ కుమార్, కోలా శ్రీనివాసరావు, రజియా బేగం, పసుపులేటి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలి : ఎస్పీ

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :**



వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గుంటూరు జిల్లా ప్రజలందరికీ, పోలీస్ కుటుంబ సభ్యులకు, మీడియా ప్రతినిధులకు వినాయక చవితి పర్వదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలనీ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, స్నేహసౌహార్దంతో, ఆనందంగా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కష్టపడి రాణించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులని అభినందించే సంస్కారం కూడా లేని పెత్తందారు జగన్

**– ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



దళిత, పేద విద్యార్థుల్లో సంతోషం వెల్లివిరుస్తోందని వారి ఆత్మగౌరవం, భవిష్యత్‌పై కొత్త ఆశలు కలుగుతున్నాయని ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారు చెప్పిన ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం విద్యను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గురుకుల పాఠశాలల్లో కష్టపడి చదివి ఐఐటీ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో రాణించిన 55 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల బహుమతి అందజేశారు. గురుకులాల్లో చదువుతున్న 1,17,600 మంది విద్యార్థులు ఎస్ఎస్సీలో 89.5%, ఇంటర్‌లో 94.2% ఉత్తీర్ణత సాధించారు. అలాగే నీట్ పరీక్షలో 31 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం ఈ విద్యా విధానం ఎంత సమర్థవంతమైందో చూపిస్తుందన్నారు. ఈ ఏడాది 1500 మంది విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారు 1983లో గురుకుల పాఠశాలలను స్థాపించారని, తెలుగుదేశం పాలనలోనే ఈ పాఠశాలలకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శెట్టి గోఫినాథ్ ఐపీఎస్, గంధం చంద్రుడు ఐఏఎస్, రాజ్ కుమార్ ఐపీఎస్ ఇలాంటి వారు చాలా మంది ఐఏఎస్, ఐపీఎస్ లు ఉన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ఐఏఎస్, ఐపీఎస్ లుగా దేశానికి సేవలందిస్తున్నారు.

గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత విద్యార్థుల విజయాలపై ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. దళిత పిల్లల చదువు, అభివృద్ధి ఆయనకు ఇష్టం లేదా..? జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల విద్యపై ఎలాంటి శ్రద్ధ చూపలేదు. రాజకీయ ప్రయోజనాల కోసం ఐపీఎస్ అధికారులను వాడుకోని వారిని జైలు మొఖాలు చూసేలా చేశారని విమర్శించారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**– వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్**

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ గణనాధుని ఆశీస్సులు ఉండాలని, "ప్రతీ కుటుంబ ప్రగతికి, ఎంచుకున్న లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా ఆ గణపతి ప్రజలను అనుగ్రహించాలని కోరుకుంటున్నానని తెలిపారు. వాడవాడలా మండపాలు నెలకొల్పి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో గణేశుని పూజిస్తున్న ప్రజలకు సకల శుభాలు కలుగజేయాలని ఆ వినాయకుని ప్రార్థిస్తున్నా" అని వెల్లడించారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులకు వినాయక చవితి శుభాకాంక్షలను డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చెప్పారు.

## ఐదేళ్లు భూ దందాల్లో కనిపిస్తున్న బొల్లా

**వినుకొండ మేజర్ న్యూస్:** అధికారాన్ని అడ్డం పెట్టుకొని అరాచకం చేసిన బొల్లా గొడవలు సృష్టించి టిడిపి నేతలపై బురద చల్లితే సహించేది లేదు వినుకొండ కూటమి నాయకుల హెచ్చరిక అభివృద్ధిలో బొల్లా బ్రహ్మనాయుడు కనిపిస్తున్నాడని వైసీపీ నాయకుడు, లాయర్ . ప్రసాదు మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని, అభివృద్ధిలో కాదు ఐదేళ్ల వైసిపి పాలనలో వినుకొండ లో జరిగిన భూ దందాలు, మోసాలు, అక్రమ కేసులు బనాయింపు, అరాచకాలలో బొల్లా బ్రహ్మనాయుడు కనిపించాడని వినుకొండ కూటమి నాయకులు లాయర్ సైదారావు, శంకర్రావు శ్రీనివాసరావు, చికెన్ బాబు, యార్లగడ్డ లెనిన్, లాయర్ సిద్దయ్య, భీమని శ్రీను లు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంఎన్ ప్రసాదు కూటమి ప్రభుత్వంపై, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జి డి సి సి బి ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావులపై చేసిన విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. ఐదేళ్లు వైసిపి పాలనలో బ్రహ్మనాయుడు వినుకొండలో అరాచక పాలన సాగించి ఇస్టానుసారంగా దోచుకున్నారని అన్నారు. లాయర్కు ఎక్కువ, గుమస్తాకు తక్కువ అయిన ప్రసాద్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, కూటమినేతలపై విమర్శించే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. రాజకీయ స్వార్థం కోసం మీలో మీరే గొడవలు ఘర్షణలు అల్లర్లు సృష్టించి కూటమి నేతలపై విష ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో న్యాయవాదులు నల్లబోతుల రామకోటేశ్వరరావు, ఎలవర్తి శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

